క్లుప్తంగా

నేటి నుంచి గడప గడపకు

గంగవరం: మండలంలో శని, ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొంటారని ఎంపీడీవో శివ ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మామడుగు సచివాలయ పరిధిలోని మామడుగు, కోటగురి వేపల్లె, అప్పిశెట్టిపల్లె, చెన్నారెడ్డిపల్లె, కంచిరెడ్డిపల్లెలో, ఆదివారం చొడిరెడ్డిపల్లె, కురప్పల్లె, బత్తనపల్లె, లక్ష్మీపురం గ్రామాల్లో కార్యక్రమం జరుగుతుందన్నారు.

బోయకొండలో రాహుకాల పూజలు


విశేషాలంకారంలో అమ్మవారు

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో రాహుకాల అభిషేక పూజలను నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రమౌళి పర్యవేక్షణలో ఉదయం 10-30 నుంచి 12 గంటల వరకు రాహుకాల సమయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు చేసి సుందరంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దంపతులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన బృందం

సదుం: మండలంలోని చెరుకువారిపల్లె పీహెచ్‌సీని నేషనల్ అస్యూరెన్స్ స్టాండర్డ్ కమిటీ శుక్రవారం తనిఖీ చేసింది. పీహెచ్‌సీ పరిధిలో అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాలపై బృంద సభ్యులు డాక్టర్ సతీష్‌లింగం హరిదాసు, డాక్టరు అలక్‌దాస్ సమీక్షించారు. వైద్యాధికారి గిరీషా, చరణ్, కో-ఆర్డినేటరు దివ్య పండిట్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం

గంగవరం: మండలంలోని జీడిమాకులపల్లెలో పీహెచ్‌సీ వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో శుక్రువారం వైద్య శిబిరం నిర్వహించారు. హాజరైన ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

సచివాలయాల్లో గ్రామసభలు

సదుం: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మండంలోని సచివాలయాల్లో శుక్రవారం గ్రామసభలు జరిగాయి. సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభల్లో పలు అంశాలను చర్చించారు. అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.

పులిచెర్ల(కల్లూరు): దిగువపోకలవారిపల్లె సచివాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. వెంకట దాసరపల్లె ఎంపీటీసీ సభ్యుడు పోకల చంద్ర మాట్లాడుతూ గ్రామసభల ద్వా రా అవసరమైన పనులను ఎంపిక చేసుకోవచ్చ ని తెలిపారు. నాయకులు దామోదర్‌రెడ్డి, గంగ య్య, వెంకటరెడ్డెప్ప, చెంగల్‌రాయులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



రామకుప్పం: మండలకేంద్రం రామకుప్పంలోని జామియా మసీదులో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మత పెద్దలు ఆయనను సన్మానించారు. అనంతరం విందులో పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి, అప్పి, మైనారిటీ నేతలు అబ్దుల్‌సాబ్, సైపుల్లా, బరకతుల్లా, తజ్‌ముల్‌పాషా, ఏజస్, నయాజ్, జబీవుల్లా, అబ్దుల్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

చిత్తూరు అర్బన్: డాక్టర్ అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి స్మరించారు. చిత్తూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు రఘు, మధు, నీలకంఠేశ్వర రెడ్డి, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

సత్యవేడు ఎంపీడీఓ మృతికి సంతాపం

గుడిపాల: సత్యవేడు ఎంపీడీఓ బాలగణేష్ గుండెపోటుకు గురై మృతిచెందడం బాధాకరమని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ ఉపేంద్ర, సర్పంచ్ రజనీకాంత్ సంతాపం వ్యక్తం చేశారు. బాలగణేష్ మృతికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గుడిపాల ఎంపీడీఓగా బాలగణేష్ రెండేళ్లు పని చేశారంటూ ఆయన సేవలను ప్రస్తుతించారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి


వి.కోట : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు


కుప్పం : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్

పలమనేరు: అంబేడ్కర్ స్ఫూర్తితో ఆదర్శవంతమైన సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. పట్టణంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని పార్టీ శ్రేణులు, పార్టీ ఎస్సీవిభాగం, మాలమహానాడు, దళితనేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు, ఎస్సీ ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా నిర్వహించాయి. అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, కౌన్సిలర్లు శ్యామ్‌సుందర్‌రాజు, కమాల్, మండల కన్వీనర్ బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వి.కోట: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత స్థానిక వైఎస్సార్ సర్కిల్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు దళిత నాయకులు అంబేడ్కర్ చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించార. అనంతరం అంబేడ్కర్ విగ్రహనికి నాయకులు, అంబేడ్కర్ సేన నేతలతో కలసి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేడ్కర్ సేవలను కొనియాడారు. అలాగే స్థా నిక సీహెచ్‌సీలో వైద్యాధికారి కిజియారాణి ఆధ్వర్యంలో, ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యువ రాజు ఆధ్వర్యంలో, ప్రధాన సచివాలయంలో సర్పంచ్ పీఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, దళిత నాయకులు గణపతి, శివరాం, శ్రీనివాసులు,దొర స్వామి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ రెడ్డెప్ప, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను కొనియాడారు. దళిత నాయకులు రాజు, నరసింహులు, భానుప్రసాద్, శ్రీనివాసులు, అశోక్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అలాగే జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా, కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము కలసి అంబేడ్కర్‌కు నివాళులర్పించి, మున్సిపల్ కార్మికులను సన్మానించారు. విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు చెంగారెడ్డి, వెంకటపతి, రామకృష్ణారెడ్డి, లీలావతమ్మ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజారెడ్డి, చెంగారెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కుప్పం: రాజ్యాంగ సృష్టికర్త అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, జెడ్పీటీసీ సభ్యుడు శరవణన్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మురుగేష్, నాయకులు పాల్గొన్నారు.

ద్రవిడ వర్సిటీలో

వర్సిటీ ప్రాంగణంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అంబేడ్కర్ సేవలను కొనియాడారు. రెక్టార్ అనురాధ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : మండల పరిషత్ కార్యాలయం, వైఎస్సార్‌సీపీ కార్యాలయం, గొల్లచీమనపల్లె అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు పాల్గొన్నారు. చెక్ పోస్టు కూడలి వద్ద అన్నదానం చేపట్టారు. వైస్ ఎంపీపీలు రూప, నారాయణస్వామి, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ ఎస్. రెడ్డెప్ప, వై ఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ విగ్రహానికి యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కోగి లేరు యానాది కాలనీలో సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కల్లు పల్లి చిన్నా అన్నదానం చేశారు.

సోమల: పలు కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ ప్రభాకర, రమణయ్య, ఐలా సూరి, తాతమల్లయ్య, రామనాథం, మధు, వరదం కుమార్ రాజ, మొగలీశ్వరయ్య, మురళి పాల్గొన్నారు.


పలమనేరు: జోహార్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

సదుం: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ మార్గనిర్దేశకుడని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక అంబేడ్కర్ భవనంలో జరిగిన జయంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఎంపీపీ ఎల్లప్ప, కృష్ణారెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు సీతాపతి, శ్రీనివాసులు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

రొంపిచెర్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, దళిత సంఘం నాయకులు బండపల్లె సుభాష్, మల్లేపల్లె వెంకటేష్, ఓబులేసు, డాక్టర్ రఘునాథ, ధనంజయ, బీసీ సంఘం అధ్యక్షుడు సూరేషా, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గంగవరం: ఎంపీడీవో కార్యాలయం, సచివాలయం వద్ద అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, ఉపాధ్యాయులు, అంబేడ్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పంచారు. అలాగే మండల కేంద్రంలో నూతనంగా అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ నాయకులు, అంబేడ్కర్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు కలిసి భూమిపూజ చేశారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

గుడుపల్లె: మండలంలోని శెట్టిపల్లెలోని అంబేడ్కర్ విగ్రహానికి రెవెన్యూ డివిజినల్ అధికారి శివయ్య నివాళులర్పించారు. దళిత సేవ సంఘం ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు సురేష్‌బాబు, సభ్యులు పాల్గొన్నారు.

చౌడేపల్లె: ఎస్సీ బాలుర వసతిగృహంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిబాబు పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత నేతలు ర్యాలీ నిర్వహించారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, నాయకులు నాదమునిరెడ్డి, నాగరాజ ప్రసాద్, షుకూర్, పోకల చంద్ర, రెడ్డి అహమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ సుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రామకుప్పంలో సమస్యాత్మకంగా ఉన్న స్థలంలో జిల్లా అధికారులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల నేతలు ర్యాలీ నిర్వహించారు. ననియాలలో అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని సర్పంచ్ మల్లిక ప్రారంభించారు.


గుడుపల్లె : చీరలు పంపిణీ చేస్తున్న ఆర్‌డీఓ


వి.కోట: నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ యువరాజు


పుంగనూరు: నివాళులర్పిస్తున్న భాస్కర్‌రెడ్డి, చెంగారెడ్డి


సదుం: నివాళులు అర్పిస్తున్న పెద్దిరెడ్డి


పుంగనూరు: కార్మికులకు సన్మానం


బైరెడ్డిపల్లెలో..


పెద్దపంజాణిలో..


రామకుప్పం : ననియాలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ


కల్లూరులో..


సోమలలో..


పలమనేరు: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


రామకుప్పం : నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


రొంపిచెర్లలో..



గంగవరం: కేక్ కట్ చేస్తున్న నాయకులు, అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కోసం భూమిపూజ

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

పలమనేరు: పట్టణ సమీపంలోని ఫైర్‌స్టేషన్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమైయ్యాయి. ఫైర్ ఆఫీసర్ మనోహరన్ స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులకు అగ్నిమాపక కేంద్ర సేవలను వివరించారు. కర పత్రాలను పంపిణీ చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ

పుంగనూరు: అగ్నిప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో అగ్నిమాపక దిన వారోత్సవాలను ఆయన వైస్ ప్రిన్సిపాల్ నందీశ్వరయ్యతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. సుబ్బరాజు మాట్లాడుతూ ప్రమాదాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో వేసవి తీవ్రతతో పంటలు, కంచెలు అంటుకునే ప్రమాదం ఉందని తెలిపారు. ముందుజాగ్రత్తలతో ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ముందు జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.


పలమనేరు: కరపత్రాలు అందజేత

ప్రత్యేక ప్రార్థనల్లో సుధీర్‌రెడ్డి


సోమల: ప్రార్థనల్లో పాల్గొన్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

సోమల: మండల కేంద్రంలోని మసీదులో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నాయకులు అమాస మోహన్, నాగేశ్వరరావు, ముతవల్లీ మునాఫ్, మైనారిటీ నాయకులు షావలి, మసూద్, ఖాదర్‌బాషా, వైస్ ఎంపీపీ ప్రభాకర, వరదం రమణ పాల్గొన్నారు.

బీమా సాయం అందజేత

సదుం: మండలంలోని తిమ్మానాయనపల్లెకు చెందిన వలంటీర్ ప్రసాద్ కుటుంబ సభ్యులకు సర్పంచ్ మురళీరెడ్డి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను శుక్రవారం అందజేశారు. ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప సంతాపం వ్యక్తం చేశారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లె వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లో శుక్రవారం హెల్త్ మేళా నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ శోభారాణి యోగ, ధ్యానంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లీనిక్‌లో ఎన్‌సీడీ, స్క్రీనింగ్, బీపీ, షుగర్, అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలు రమణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నకే జనం మద్దతు


పుంగనూరు : మున్సిపల్ వైస్ చైర్మన్ లలిత ప్రచారం


శాంతిపురం: కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్సీ భరత్

పుంగనూరు: పల్లెలో...పట్టణంలో ఎక్కడికి వెళ్లినా తామంతా ముఖ్యమంత్రి జగనన్న వెంటే ఉన్నామని అంటున్నారని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో రాయలసీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దిన్‌షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో జరిగిన మా భవిష్యత్తు జగనన్నే.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు జరిగాయి. కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, కాంతమ్మ, రెడ్డెమ్మ, కమలమ్మ, గంగులమ్మ, సాజిదాబేగం, భారతి, రామకృష్ణంరాజు, పూలత్యాగరాజు, జీపీ యాదవ్, నయీంతాజ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇర్ఫాన్, సచివాలయ కన్వీనర్ వరదారెడ్డి ఆయా వార్డుల్లో కరపత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించారు. ఐదు ప్రశ్నలకు సమాధానాలు సేకరించి, ముఖ్యమంత్రి సెల్‌కు మిస్‌డ్‌కాల్ ఇప్పించారు.

సదుంలో..

మండలంలో శుక్రవారం పలు పంచాయతీల్లో మా భవిష్యత్తు జగనన్నే.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు జరిగాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. అభిప్రాయాలు సేకరించారు.

వైఎస్సార్ సీపీని ఆదరించండి

శాంతిపురం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరిస్తే మరిన్ని పథకాలు వస్తాయని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. శుక్రవారం రాత్రి పంచాయతీ కేంద్రమైన అనికెరలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించి ఈ ప్రభుత్వంలో కలిగిన మేలును వివరించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, నాయకులు బుల్లెట్ దండపాణి, చెంగప్ప, రామకృష్ణ, రమేష్ రెడ్డి, దుబాయ్‌గౌడు, విజయ్‌కుమార్, లోకేష్‌రెడ్డి, పత్తి రామప్ప, గోపాల్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




పుంగనూరు : కరపత్రాలు అందిస్తున్న కౌన్సిలర్ పూలత్యాగరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర, సదుం: కరపత్రాల పంపిణీ

ఆర్‌ఎస్‌ఎస్ భారీ ర్యాలీ


ర్యాలీలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

పుంగనూరు: పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఆర్‌ఎస్‌ఎస్ భారీ ర్యాలీ జరిగింది. ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు జనార్దన్, త్రిమూర్తిరెడ్డి, ముల్లంగి రవీంద్రనాథ్, వినాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు యూనిఫాం ధరించి హిందూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. సమావేశాన్ని నిర్వహించి, హిందూమతాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రతినిధులు వెంకటేష్, పరమేష్, రమేష్, దీపక్, మంజునాథ్ పాల్గొన్నారు.